

క్లుప్తంగా

పెళ్లి కానుక అందజేత


పెళ్లికానుక అందజేస్తున్న ఎంపీపీ

చంద్రగిరి/తిరుపతి రూరల్: మండలంలోని తొండవాడ పంచాయతీ అరుణకాలనీకి చెందిన ఎస్.పూజిత, శశికుమార్, రవికాంత్‌రెడ్డి, వై.పూజితలకు వివాహం నిశ్చయమైంది. ఈ జంటలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందజేసిన పెళ్లి కానుకను ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి మంగళవారం అందజేశారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు పసల నాగరాజులు, సర్పంచ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట వినాయకనగర్ కాలనీలో నూతన వధువరులు జయంతి, రాజేష్‌కు వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి, రూరల్ వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, సర్పంచ్ రామచంద్రయ్య పెళ్లి కానుకను అందించారు.

తెలుగు సమాఖ్య సభ్యుడిగా ఆర్కాట్

తిరుపతి కల్చరల్: చెన్నై కేంద్రంగా పని చేస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య జీవితకాలం సభ్యునిగా తిరుపతికి చెందిన కృష్ణప్రసాద్‌ను నియమించినట్లు సంస్థ అధ్యక్షుడు ఇంద్రదత్ తెలిపారు.

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ తరగతులు

చంద్రగిరి: స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నుంచి 4 రోజుల పాటు విజన్ బిల్డింగ్‌పై శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. 60 గ్రామ సమాఖ్యల నుంచి ప్రతినిధులు, 7 జిల్లాల నుంచి డీపీఎం ఐబీలు, ఏపీఎంలు పాల్గొన్నారు. డీఆర్‌డీఏ పీడీ జ్యోతి మాట్లాడుతూ.. గ్రామ, ఆదర్శ సంఘాల ఏర్పాటు వంటి అంశాలను వివరించారు.

పరామర్శ

తిరుపతి సిటీ: ఎస్వీయూనివర్సిటీ పోలీసుల అదుపులో ఉన్న జాగ్రఫీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డి భాస్కర్‌రెడ్డిని నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఎస్వీయూ అకడమిక్ కన్సల్టెంట్ల నిరసనలో ఆయన ప్రమేయం ఉందని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

క్రీడా యోగా పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్కే అబాకస్ విద్యా సంస్థ అధినేత రామకృష్ణారెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక అన్నారావు సర్కిల్‌లోని ఆర్కే అబాకస్ విద్యా సంస్థ అధినేత రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో క్రీడా యోగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా సైకాలజిస్ట్ హరికృష్ణ పాకనాటి, మారుతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు టీవీలకు, మొబైళ్లకు బానిసలుగా మారుతున్నారన్నారు. దీన్ని అధిగమించేలా పిల్లలను ఆకర్షించడంలో క్రీడలు ముందుంటాయన్నారు. గ్రామీణ క్రీడలను యోగాతో అనుసంధానం చేస్తూ దత్తారం పాల్ చేత వివేకానంద కేంద్ర కన్యాకుమారి ప్రత్యేక పుస్తకాన్ని తయారు చేయించారని చెప్పారు. ఇవి పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతాయని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, హరినాయక్, హరిబాబు, నవీన్ పాల్గొన్నారు.

సంస్కృత విద్యార్థుల ర్యాలీ

తిరుపతి సిటీ: సంస్కృత భాష ప్రాముఖ్యత, ప్రాధాన్యత సామాన్య ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం వీసీ జీఎస్ క్రిష్ణమూర్తి అన్నారు. సంస్కృత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వర్సిటీ విద్యార్థులు నగరంలో ర్యాలీ నిర్వహించారు.

నేటి నుంచి సీపీఎం సమరభేరి

తిరుపతి కల్చరల్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బుధవారం నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సీపీఎం ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమం చేపడుతున్నట్లు ఆ పార్టీ నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు మంగళవారం యశోదనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. సీపీఎం నాయకులు ఎస్‌జే.చంద్ర, సాయిలక్ష్మి, వేణుగోపాల్, బుజ్జి పాల్గొన్నారు.

అమృత భాష తెలుగు


బైరాగిపట్టెడ నగరపాలక ఉన్నత పాఠశాలలో సర్టిఫికెట్లతో విద్యార్థులు

- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం
- గిడుగు రామ్మూర్తికి ఘన నివాళులు

తిరుపతి ఎడ్యుకేషన్: గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో తెలుగు భాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో గిడుగు చిత్రపటాలకు నివాళులర్పించారు. అలాగే హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు భాష ఆవశ్యకత, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శ్రీకృష్ణదేవరాయలు, అష్టదిగ్గజ కవులు, రచయిత, రచయిత్రి వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. బైరాగిపట్టెడలోని ఎంజీఎం హైస్కూల్ క్రీడాకారులకు రిటైర్డ్ పీఈటీ మునెయ్య క్రీడా దుస్తులను అందజేశారు. సుదహా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుగు రచయితల వేషధారణలో ఆకట్టుకున్నారు.

తిరుపతి సిటీ/తిరుపతి కల్చరల్/తిరుపతి అర్బన్: ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థలో వేటూరి ప్రభాకరశాస్త్రి వర్ధంతి, గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహించారు. సంచాలకులు డాక్టర్ పీసీ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజశేఖర్, వెంకటేశ్, విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రాయలసీమ రంగస్థలి కార్యాలయంలో చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖలో శాఖాధ్యక్షులు కొలకలూరి మధుజ్యోతి పాల్గొన్నారు. పద్మావతీ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ మహదేవమ్మ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అవధాని భరత్ శర్మ, శ్రీదేవి, తెలుగు విభాగాధిపతి కృష్ణవేణి పాల్గొన్నారు. డీపీటీఓ కార్యాలయంలో జిల్లా ప్రజారవాణ అధికారి జితేంద్రనాథ్‌రెడ్డి గిడుగు చిత్రపటానికి నివాళులర్పించారు.

పాకాల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ, బాలుర జూనియర్ కళాశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రముఖ కథ, నవలా రచయిత వీఆర్.రాసాని, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సురేంద్ర, ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

రామచంద్రాపురం: కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర భాషోపాధ్యాయ జిల్లా అధ్యక్షుడు దొడ్డా ఉమామహేశ్వర్, హెచ్‌ఎం వాగ్దేవి గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు.

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం మురళి, ముఖ్య అతిథులు డాక్టర్ రాములు, సుబ్రమణ్యం తెలుగు భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

గడప గడపలో అపూర్వ స్వాగతం


చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని సత్కరిస్తున్న గ్రామస్తులు

రామచంద్రాపురం: మండలంలోని నెత్తకుప్పం పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నిర్వహిస్తున్న గడప గడపకు మీ హర్షిత్ కార్యక్రమానికి మంగళవారం అపూర్వ స్వాగతం లభించింది. గ్రామస్తులు డప్పులు కొట్టి, టపాకాయలు పేల్చి పూలవర్షం కురిపించారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని హర్షిత్ కోరారు. ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ రాణి, మండల ఇన్‌చార్జి గణపతి నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాకాల మండల కమిటీ ఎంపిక


నంగా నరేష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు

తిరుపతి రూరల్: వైఎస్సార్‌సీపీ పాకాల మండల కమిటీని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంగళవారం ప్రకటించారు. అధ్యక్షుడిగా నంగా నరేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మనోహర్‌రెడ్డి, శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.బాబురెడ్డి, అమర్నాథరెడ్డి, యతీశ్వర్‌రెడ్డి, కాముడు, కార్యదర్శులు మోహన్‌నాయుడు, కె.బాబురెడ్డి, శ్రీనివాసు లు, యువరాజులునాయుడు, ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్, వీపీ ప్రకాష్, మస్తాన్, సంయుక్త కార్యదర్శులు దొరబాబు, శేషయ్య, మురళీమోహన్‌రెడ్డి, విష్ణు, కృష్ణయ్య, మధుసూదన్‌రెడ్డి, బి.గురునాథ్‌రెడ్డి, బి.బాబులను నియమించినట్లు తెలిపారు.

అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు

మొత్తం 18 అనుబంధ విభాగాల మండల అధ్యక్షులను నియమించారు. యూత్ వింగ్–యుగంధర్‌ప్రసాద్(చంటి), బీసీ సెల్–బి.మధు, ముస్లిం మైనారిటీ సెల్–నాగూర్‌బాషా, ఎస్సీ సెల్–వి.గోపి, మహిళా విభాగం–కె.వనజ, ఐటీ వింగ్–ధనుంజయరెడ్డి, సేవాదల్–బాలశంకర్, విద్యార్థి విభాగం–కీర్తిశేఖర్, లీగల్ సెల్–గౌరిశంకర్‌రాజు, ప్రచార విభాగం–మోహన్, రైతు విభాగం–శ్రీనివాసులు, డాక్టర్స్ వింగ్–డాక్టర్ రామనాథం, క్రిస్టియన్ వింగ్–షడ్రక్, వాణిజ్య విభాగం–సేతుకుమార్‌రెడ్డి, సాంకేతిక విభాగం–మోహిత్, చేనేత వింగ్–బ్రహ్మయ్య, ఎస్టీ సెల్–సుబ్రమణ్యం, ట్రేడ్ విభాగం– మురళీకృష్ణలను నియమించినట్లు పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు రోడ్డు లోని యోగిమల్లవరంలో ఉన్న శ్రీకామాక్ష్యాంబ సమేత శ్రీపరాశరేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం లక్ష బిల్వార్చనను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. శ్రావణ మాసం పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేక పూజలు జరిగాయి. ఉద యం 7 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు లక్ష బిల్వాలతో స్వామివారికి అర్చన చేశారు. బుధవారం పౌర్ణమి సందర్భంగా మహాన్యాస రుద్రాభిషేకం, పూర్ణాహుతి కలశాభి షేకంతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.













